


**పేదల పక్షాన అవిశ్రాంత పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే..**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 17 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06

# నేటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి




## సాయుధ పోరాట అమరుల పోరాట చరిత్రే

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఈనెల 11 నుండి 17 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా ప్రపంచ చరిత్రలో అజరామరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య, బొమ్మగాని ధర్మ భిక్షం విగ్రహాలకు సిపిఐ సీనియర్ నాయకుడు సాయుధ పోరాట మిలిటెంట్ ఎడ్ల ఆశాలు స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటం కేవలం భూస్వాములకు అణిచివేతకు వ్యతిరేకంగానే కాకుండా స్వాతంత్రం తర్వాత కూడా నిజమైన ప్రజాస్వామ్యం కోసం సాగిన సహాసోపేతమైన అధ్యాయమని వ్యాఖ్యానించారు. రైతంగ యోధుల త్యాగాల వలన గ్రామీణ ప్రాంతాలలో శోషణ తగ్గిందని, నేటి పేదల హక్కుల పోరాటాలకు ఇది అజరామరమైన స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, మంచాలసైదులు, పొట్ట శంకరయ్య, మంచాల జంగయ్య, సుర్వి నరసింహ, సిపిఐ సీనియర్ నాయకులు దేశిడి నరేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య పాల్గొన్నారు.

**సాయుధ పోరాటాన్ని తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంగా ప్రకటించాలి : గన్నా చంద్రశేఖర్**

**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని తెలంగాణ స్వాతంత్ర్య పోరాటదినోత్సవంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలల్లో భాగంగా తెలంగాణఆంధ్ర సరిహద్దు కృష్ణపట్టె ప్రాంతమైన మల్లారెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆనాడు రజకారులకు వ్యతిరేకంగా పోరాడి 8మంది అమరులైనటువంటి పోరాట యోధులకు గుర్తుగా ఏర్పాటు చేసుకున్న అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా గన్న చంద్రశేఖర్ పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉస్తేల వీరారెడ్డి సతీమణి రాములమ్మ ఐదవ వర్ధంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా వీరారెడ్డి, రాములమ్మ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, కోటమ్మ, గంధం మంగయ్య, షేక్ జియాలుద్దీన్, తాళ్లూరి సత్యం, షేక్ అబ్దుల్ బాషా, పాపిరెడ్డి, భీమిశెట్టి సత్యం, తాళ్లూరి శ్రీను, తోకల సైదులు, చిత్తలూరి ధనలక్ష్మి , తేరేజ, యేసు, వెంకటరెడ్డి, రామారావు, సాయి, అంకరాజు, నాగేశ్వరరావు, వెంకటి, విజయ్, పుల్లయ్య కొండారెడ్డి పాల్గొన్నారు.

**రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే**

**ప్రజాపక్షం/నల్లగొండ(కనగల్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నవాబు లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్గూరి నరసింహ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం వార్షికోత్సవాల సందర్భంగా కనగల్ మండలం పొనుగోడు గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు జోగు రంగనాయకులు స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, సహాయ కార్యదర్శి దొటి పాండరి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి జామియా,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కె ఎస్ రెడ్డి,రంగనాయకుల కుటుంబ సభ్యులు జోగు ప్రభాకర్ ,జోగు సురేందర్,బొమ్మకంటి రాములు, బొమ్మకంటి అండాలు,వెలుగువెంకన్న, బిక్షం పాల్గొన్నారు.

**సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే...**

**ప్రజాపక్షం/గుండాల;** తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్యలు అన్నారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని సుద్దాల గ్రామాంలో సుద్దాల హనుమంతు, పడకంటి రామస్వామి, అనంతారంలో తంబాల వీరస్వామి, మర్రిపడిగ గ్రామంలో అబ్బాస్, రాంరెడ్డి, చాంద్, తుర్కలషాపురంలో నర్సయ్య స్మారక స్తూపాల వద్ద పూలమాలలు వేసి జెండాలను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సినియర్ నాయకులు శంషుద్దీన్, మండల కార్యవర్గ సభ్యులు సత్యానారాయణ , శ్రీను, కొమురయ్య, స్వామి, యాదయ్య, మల్లయ్య, బక్కయ్య, యాదయ్య, సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## భూ సమస్యలపై సమీక్ష

**ప్రజాపక్షం/దేవరకొండ;** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూ సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయ శాఖ , అటవి శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మాజీ మంత్రి జానారెడ్డి, ఎంఎల్‌ఏ కుందురూ రఘువీర్‌రెడ్డి, అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్.

## తిరుమలగిరి పోలీస్ స్టేషన్ తనిఖీ

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ హర్షిక తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ సందర్శించి రికార్డులు పరిశీలించి ఆకస్మిక తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, దొంగతనాల నివారణకు గస్తీ పెంచాలని పలు సూచనలు చేశారు. సిబ్బంది విధి నిర్వహణలో అపమాత్రంగా ఉండాలని అన్నారు.రిసెప్షన్ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ఉమెన్ కానిస్టేబుల్ ఇంద్రజ నీ ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందజేశారు.అదేవిధంగా హెడ్ కానిస్టేబుల్ అలీ అహ్మద్,కానిస్టేబుల్స్ అనిల్,రవికుమార్, సాయికుమార్, హేమంత్ కుమార్, నాగరాజులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలోడిఎస్పి రాజశేఖర్ రాజు,సీఐ శీను నాయక్, ఎస్ఐ వీరశేఖర్ పాల్గొన్నారు.





## వివేకానంద్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో కురుమ సంఘం అధ్యక్షులు కోరే లక్ష్మణ్, ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా పంజాల వివేకానంద్ గౌడ్ ఎన్నిక అయిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గజరాజ్ కాశీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు పైల్ల ప్రశాంత్, లోడి మహేష్ గౌడ్, జిల్లా నాయకుడు మజ్జిగ నరేష్, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, మండల నాయకులు బబ్బురి శివలింగం గౌడ్, మైనారిటీ మండల నాయకుడు ఎండి అబ్బాస్‌పాల్గొన్నారు.

## యువతకు అవగాహన




**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** ఆత్మకూరు(యం) మండలం సర్వేపల్లి గ్రామంలో బోస్కో సేవ కేంద్రం సౌజన్యంతో మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి యువతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వం సాధనలో యువతీ, యువకుల పాత్ర ముఖ్యమైనది సాంప్రదాయం లింగ సమానం అవకాశాలు విద్య మరియు నైపుణ్యాలపై దృష్టి సాధించాలని అన్నారు. తెలంగాణ కోఆర్డినేటర్ అర్కల శిరీష మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలు ,ఇతర సామాజిక ఆర్థిక రంగాల్లో శ్రీ పురుషులు సమానత పెంచుకోవాలని అన్నారు. యువతీ, యువకులు బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కోఆర్డినేటర్ మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా గోవింద్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్/గుండాల :** గోపాలమిత్ర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామానికి చెందిన వంగూరి గోవింద్‌ని మంగళవారం జరిగిన జిల్లా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోలిపాక రాములు, ఉపాధ్యక్షులుగా కదిరేని స్వామి, ప్రధాన కార్యదర్శిగా మెండే సతీష్, కోశాధికారిగా బండి కొమురయ్య, సహాయ కార్యదర్శి గా దర్శన్ మధు, ప్రచార కార్యదర్శి గా బాల నరసింహని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుగా కృష్ణా, సురేందర్, బాలరాజు, శ్రీను, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఆయన సతీమణి జాయింట్ కలెక్టర్ సంతోషి శ్రీభానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కల్నల్ సంతోష్ బాబు మరణం దేశానికి తీరనిలోటన్నారు. ఈ మహాలయ పక్షముల సందర్భంగా కల్నల్ సంతోష్ బాబుని స్మరిస్తూ ఆయన తిథి రోజు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రానున్న అమావాస్య సందర్భంగా పితృదేవతలకు అన్నసమర్పణ చేస్తే వారి ఆత్మశాంతిస్తుందనే నమ్మకంతో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శ్రీభానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో పలు సందర్భాలలో అనేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న నిర్వాహకుడు శ్రీరంగం రామును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముకరం, పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఉప్పల సత్యనారాయణ, వాసవి క్లబ్ సీనియర్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్, జూలంకటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని మన గ్రోమోర్, ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో నిలువ ఉన్న ఎరువుల స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల అమ్మకాల వివరాలు వెనువెంటనే ఈ పాస్ మిషన్‌తో పాటుగా స్టాక్ నిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. లేనిపక్షంలో దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటామని, లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎరువులను నిర్ణీత ధరలకు మాత్రమే అమ్మాలని ఎంఆర్‌పి కంటే ఎక్కువగా అమ్మకాలు జరపడానికి వీలు లేదన్నారు. ఎరువుల లభ్యత సమాచారాన్ని నోటీసు బోర్డుపై రాసి అందరికీ కనపడే విధంగా దుకాణంలో ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం మండలం ప్రత్యేక అధికారి హోదాలో ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి గిరిబాబు తదితరులున్నారు.

# ప్రతి బిడ్డకూ పోషణతో పాటు విద్య



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పుట్టిన ప్రతి బిడ్డను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇచ్చేందుకు పోషణ అవసరమని సిడిపిఓ తూముల నిర్మల సూచించారు. మంగళవారం నల్లగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ, పడాయి బీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళవారం పట్టణంలోని టిఎన్‌జిఓ భవన్‌లో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్య, అభివృద్ధి అవకాశాలు కల్పించేంపదకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకవస్తుందన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. 06 సంవత్స రాలలోపు పిల్లల్లో జరిగే అభివృద్ధి క్షేత్రాల గురించి ప్రేరణ. ఈసీసీఈ, పోషణ, వయసుకు తగ్గిన బరువు, ఎత్తులపై అవగాహన కల్పించారు. నాణ్యమైన బాల్య అభివృద్ధి సంరక్షణ, విద్య, మెదడు పెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై ప్రొజెక్టర్ సహాయంతో పిపిటి వీడియోలు ప్రజెంటేషన్ ద్వార సులభంగా అర్థమయ్యేలా, ప్రాక్టికల్ ఆక్టివిటీలతో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు



**ప్రజా పక్షం/తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ నియోజకవర్గస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు 18,19 తేదీలలో నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి కే శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలకు గ్రౌండ్‌ను ముస్తాబు చేస్తున్నారు.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రీడలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ సెక్రటరీ ఎం సత్యనారాయణ,ఫిజికల్ డైరెక్టర్లు వెంకటరామిరెడ్డి,యుగంధర్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,మురళి,లచ్చయ్య,శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి ,లావణ్య, సీనియర్ క్రీడాకారులు శ్యాగం పెద్దిరెడ్డి, శ్యాగం నాగిరెడ్డి, నరసింహారావు ,గాలిబ్ సాహెబ్ తదితరులున్నారు.



## క్యాన్సర్ బాధితుడికి స్నేహితులు అండ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** క్యాన్సర్‌తో బాధపడుతున్న తమ మిత్రుడికి అండగా నిలిచి సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిన సంఘటన సూర్యాపేట పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యానిలయం 1985 86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాల తరువాత ఇటీవలే కలుసుకొని ఆనాటి పూర్వ విద్యార్థులంతా ఆనందంగా ఆడిపాడారు. అంతలోనే తమ స్నేహితుడు బోనగిరి శ్రీనివాస్ కష్టాల్లో ఉన్నాడని తెలుసుకొని తమ స్నేహితుల సహకారంతో రూ.5లక్షల 11వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ స్నేహితునికి అండగా నిలిచారు. స్నేహితున్ని కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దీంతో స్నేహితుని కుటుంబ సభ్యులు దాతృత్వం చాటుకున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి రమేష్, ఎ అంజు, ఏ కృపాకర్, జి కేశవ్, కె సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వేతనాలు వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఉద్యోగుల జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా జనరల్ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి ఆసుపత్రిలో పనిచేస్తున్న 126 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రాక ఇంటి కిరాయి కట్టలేక, పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక, కిరాణ సరుకులు కొనలేక అప్పుల పాలవుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే జనరల్ ఆసుప్రతిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీని నియమించాలని, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వేతనాలు వెంటనే విడుదల చేయించాలని కోరారు. నాయకులు రామారావు, నర్సిరెడ్డి, నాగయ్య, సాగర్, విజయ్, సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** హైదరాబాద్‌లోని నార్సింగిలో ఈనెల 19 నుండి 21 వరకు జరగబోయే ఫోటో ఎక్స్‌పో పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో నల్గొండ జిల్లా ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ మండల ఫోటో గ్రాఫర్లతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఫోటో ఎక్స్‌పోను ఫోటో గ్రాఫర్లు అంతా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సమడం జయరాం, జిల్లా కోశాధికారి భాస్కర్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జీ జానయ్య, మండల గౌరవఅధ్యక్షుడు సయ్యద్ పాషా, మండల అధ్యక్షుడు గంధం సురేష్, ప్రధాన కార్యదర్శి చీరం బాబు, ఎస్కే. పాషా, గ్యార యాదగిరి, కేశవరెడ్డి, సందీప్‌కుమార్, రమేష్, వెంకట్, మురళి, దీప్‌లాల్, రామకృష్ణ, శ్రీను, మహేష్, నవకాంత్, జానీ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/దేవరకొండ:** మధ్యాహ్నం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బుధవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేయనున్నారు.

## ఓజోన్ దినోత్సవం




**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి రసాయశాస్త్ర విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.అనిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసులు అనసంధానకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ చిన్నబాబు, లక్ష్మీ నీలిమా, రత్న, మంజుల, సునీత, వెంకటేశ్వర్లు, రవీందర్‌రావు, బ్రహ్మం, రాచమల్ల శ్రీను, రవి, అమరేందర్ ఉన్నారు.

## బ్రదర్ చార్లీ కిర్క్‌కి కాండిల్‌లైట్ విజిల్




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అమెరికా దేశంలో పరిచర్య చేస్తూ, దేవుని పక్షాన ధైర్యంగా నిలబడి అనేకులను ప్రభువైపు తిప్పుతూ బలమైన పరిచర్య చేస్తున్న దైవజనులు. చార్లీ కిర్క్‌ని ఒక అగంతకుడు కాల్చి చంపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలియజేస్తూ మంగళవారం నల్లగొండ పట్టణంలో సిఐఏఎన్ యువజన విభాగం ఆధ్వర్యంలో బ్రదర్ చార్లీ కిర్క్ జ్ఞాపకార్థంగా ఒక హృదయాన్ని తాకే కాండిల్‌లైట్ విజిల్‌ను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం చర్చ్ ప్రార్థనలో, ఏకతలో భాగస్వామ్యమై బ్రదర్ చార్లీ కిర్క్‌కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐఏఎన్ యువజనులు ప్రేమ్ కుమార్, రోషన్, నోయెల్, శ్రీకాంత్,ప్రవిణ్, సంపత్, గోపి, స్టీఫన్ పాల్, సాగర్ జాన్, జోసెఫ్, నిరీక్షన్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎఎస్‌పి

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం దేవరకొండ ఏఎస్పి మౌనిక యాన్వల్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని రికార్డుల ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. డిండి సిఐ బీసన్న, ఎస్ఐ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.




## తాళ్ల రాంపూర్‌లో గౌడ్‌లపై పెత్తందార్ల దౌర్జన్యం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కల్లుగీత కార్మికులకు ఉపాధి కలిగించే చెట్లను నరికేయడం చట్టప్రకారం నేరం అన్నందుకు నిజామాబాద్ జిల్లా తాళ్ళ రాంపూర్‌లోని గౌడ కులానికి సంబంధించిన వారందరిపై దౌర్జన్యంగా దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు రాయిగిరి కిష్టయ్యలు డిమాండ్ చేశారు. వారు మోటకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల విడిసి పేరుతో గౌడ కులానికి చెందిన వారిని గ్రామ బహిష్కరణ చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేయగా అధికారులు దిగి వచ్చి విడిసిని రద్దు చేశారని, ఇది చట్ట ప్రకారం నేరం అని అన్నారు. ఇది జీర్ణించుకోలేని పెత్తందారులు మళ్లీ దాడి చేశారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అక్కడ శాంతి భద్రతలు కాపాడాలని గౌడులకు రక్షణ కల్పించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు.

## చెట్లతోనే కాలుష్యాన్ని అరికట్టి, ఓజోన్ పొరను పరిరక్షించగలం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** భవిష్యత్‌లో కాలుష్యాన్ని అరికట్టి, ఓజోన్ పొరను పరక్షించాలంటే ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో చెట్లను నాటి సంరక్షించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్జీసీ) ఇన్చార్జి ఉపాధ్యాయుడు బాశెట్టి విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓజోన్ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విపరీతంగా కాలుష్యం పెరగడం వల్ల ఓజోన్ పొర పల్చబడుతుందని, దాని కారణంగా అతినీలలోహిత కిరణాలు భూమిపైకి వచ్చి చర్మ క్యాన్సర్లు రావడం, పంటలు సరిగా పండక పోవడం వంటివి జరుగుతున్నాయని దీనిని అరికట్టడం కోసం అందరూ విధిగా సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేసా శ్రీనివాస చారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, శ్రీరాంభట్ల మాధురి, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి , భూక్య గోవిందు, సీఆర్పి పెద్దాకుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 'నేడు' నల్లగొండకు బృందాకరత్ రాక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం వారోత్సవాల ముగింపు సందర్భంగా 17న నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో జరగనున్న సభకుకు సిపిఐఎం పోలిట్ బ్యూరో మాజీ సభ్యురాలు బృందా కరత్ హాజరుకానున్నట్లు సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డిచ,ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రైతాంగ సాయిధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి విమోచన దినంగా హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని అలనాడు నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ చేతు నరికేశారని బందగి అమరుడయ్యాడని, గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య లాంటి తొలి అమరుడు ,




అమరవీరుల అర్పించిన రక్తాన్ని స్మరించుకుంటూ వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ ముగింపు వారోత్సవాలకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులతో పాటు ఇతర నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున,నారి ఐలయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై స్టేట్ లెవల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న న్యూహోప్ అసోసియేషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సహకారంతో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూహోప్ అసోసియేషన్ స్టేట్ కోఆర్డినేటర్ సుధాకర్ ఆచార్య శ్రీపాద, ఎన్‌హెచ్ఏ డైరెక్టర్ డి.కోమలి, కృష్ణారెడ్డిలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌ర్సన్లు ధనుంజయ, బాబుజోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ చిన్నబాబు, అధ్యాపకులు లక్ష్మీ నీలిమా, సీహెచ్.వెంకటేశ్వర్లు, కిషన్, సునీత, రవీందర్ రావు, అనిత, ఆంజనేయులు పాల్గొన్నారు.





## సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ(కట్టంగూరు):** భవిష్యత్తు తరాలను నిర్మించే ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని కట్టంగూరు మండలం పామనగుండ్ల గెజిటెడ్ హెడ్మాస్టర్ మైనం శ్రీలత అన్నారు. ఇటీవల పాఠశాలకు చెంది న తెలుగు ఉపాధ్యాయులు చింతల సుధీర్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా, ఆంగ్ల ఉపాధ్యాయులు సింగనబోయిన పండరి మండలం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథుల రాఘవాచారి బెల్లి ఆంజనేయులు, తాడిశెట్టి శ్రీనివాసులు, అలీం ఆలం, గోరంట్ల విజయరాణి, బజ్జూరు మంగమ్మ పాల్గొన్నారు.



## పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం కార్యవర్గ సమావేశం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం కార్యవర్గ సమావేశాన్ని మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యక్షుడు కర్నాటి నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశార. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి, పద్మ బ్రాహ్మణుల పురోహితం, మంత్రపఠనం సాధన విధానాల గురించి చర్చించారు. పద్మ బ్రాహ్మణుల మంత్రపఠనంలో స్వరయుక్తంగా పఠించేందుకు మెళకువలు తెలియచేశారు. రానున్న రోజుల్లో పురోహితం చాలా ప్రాంతాల్లో పద్మ బ్రాహ్మణులు అందరికి అనుకూలంగా నిర్వహించాలన్నారు. సంఘం భవన నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అయిటిపాముల భీమయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల కార్తీక్‌కుమార్, గుర్రం కృష్ణ, చలమల్ల ధనుంజయ, అప్పం పృద్వీరాజ్, పసునూరి నిత్యానందం, అవురేణి కృష్ణశాస్త్రి, వర్కాల శ్రీహరి, సత్యనారాయణ, వాసుదేవ్, రవ్వ పాండు తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు బాగుండాలి: డిపిఒ



**ప్రజాపక్షం/ చండూరు(గట్టుప్పల):** గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధం కానీ పని విధానంపై ప్రత్యేక శ్రద్ధ పంచాయతీ కార్యదర్శులు పెట్టాలని డిపిఓ వెంకయ్య హెచ్చరించారు మంగళవారం గట్టుప్పల మండల పరిధిలోని అంతంపేట వెల్మకన్నె గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలను అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులతో పాటు స్టోర్ రూమ్‌లో ఉన్న బ్లీచింగ్ పౌడర్ పలు సమగ్రని పరిశీలించారు రికార్డులు సరిగా లేకపోయేసరికి పంచాయతీ కార్యదర్శులకు షాక్ నోటీసులు జారీ చేశారు. కార్యదర్శులు సమయపాలన పాటించకపోయిన పని విధానంలో మెరుగు కనిపించకపోయినా చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు.పంచాయతీ కార్యదర్శిలు ఎవరైనా గ్రామాలలో సమయపాలన పాటించకపోయిన గ్రామాల్లో ఉన్న ప్రజలే నేరుగా తమకు సమాచారం అందించాలని కోరారు.ఆయన వెంట ఎంపీడీవో వసంతలక్ష్మి ఉన్నారు.

## తాపీ మేస్త్రీల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తాపీ మేస్త్రీల ఏడవ మండల మహాసభ నార్కట్ పల్లి మండల కేంద్రంలో నర్ర రాఘవరెడ్డి భవనంలో మంద ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పాల్గొని, సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాపీ మేస్త్రీల నూతన మండల కమిటీ అధ్యక్షునిగా మంద ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా కుక్కల వెంకన్నలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బుల్లెద్దు సైదులు, సహాయ కార్యదర్శి మేడి యాదయ్య, ముప్పిడి లింగాలు, మంద వెంకటేష్, కోశాధికారి దొడ్డి రాజు, మొత్తం 20 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వ శక్త్ పరివార్ అబియాన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ నెల 18న ఓబిజీ అండ్ గైనిక్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఐ స్పెషలైజేషన్, 25న డెంటల్, డ ర్మటాలజిస్ట్, ఈఎన్‌టి, సైకియాట్రిక్ మెగా క్యాంపులు నిర్వహిస్తున్నామని మండలంలోని గ్రామాల మహిళలు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని డాక్టర్ విజయ్ కోరారు.

# ప్రారంభం కానున్న ఉప కోశాధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ఉప కోశాధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. సుమారు రెండు సంవత్సరాల క్రితం భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పిల్లర్స్ వరకు నిర్మాణం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాలుగు ఉప కోశాధికారి కార్యాలయ భవనాల నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ సుమారు రూ.1.4కోట్లతో పనులు చేపట్టారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో నిర్మాణ పనులను అర్ధాంతరంగా ఆపేశారు. మిర్యాలగూడ ఉప కోశాధికారి భవనం శిధిలావస్థకు చేరడం గోడలకు పగుళ్లు రావడం, కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణంలో భవనం కొంతభాగం తొలగించే అవకాశం ఉంది. దీంతో అధికారులు, సిబ్బంది జిల్లా అధికారులకు పరిస్థితి వివరించారు. నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా కాంట్రాక్టర్‌ను ఆదేశించడంతో మంగళవారం అసంపూర్తి భవనాన్ని సబ్ ట్రెజరీ ఆఫీసర్ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ మెహరున్నీసాలతో కలిసి పరిశీలించారు. భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# మున్సిపాలిటీ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/కల్లూరు:** 20వ తేదీ జిల్లా మున్సిపాలిటీ మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖమ్మం కార్పొరేటర్ బిజీ క్లె మెంట్ మున్సిపాలిటీ కార్మికులను మంగళవారం కోరారు. ఖమ్మంలో 20వ తేదీ శనివారం జరిగే మహాసభ సందర్భంగా కల్లూరు లో జరిగిన మున్సిపాలిటీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఏఐటీయూసీ ముందు బాగాన ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి భవిష్యత్తు పోరాటాల రూపకల్పనకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవటానికి ఈ మూడవ మహాసభ జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి హక్కులు సాధించడానికి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక కానుందని వివరించారు.



మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు లతోపాటు మున్సిపాలిటీ కార్మికులు ఓడల కృష్ణ , చింత పంటి శ్రీను తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు

**-కెయు పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించాలని మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని కాకతీయ విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి కె. రాజేందర్ తెలిపారు. మంగళవారం నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్‌డి ఎల్‌సి దూరవిద్య డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపీయింగ్‌కు తావులేకుండా సిబ్బంది, అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నిర్వహణ అధికారి ఎస్. నర్సింహాచారి, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డిన్ పి. వరలక్ష్మి , కెయు క్యాంపస్



కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ పి. అమరవేణి, శంకర్, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా॥సిహెచ్ రవికుమార్, ఎకనామిక్స్ హెచ్‌వోడి డా॥ శ్యాంబాబు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కార్ స్టాండ్ డ్రైవర్లు, ఓనర్లు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క క్యాంపు కార్యాలయం వద్దనున్న కార్ స్టాండ్ డ్రైవర్లు, ఓనర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, పట్టణ ఎఐటీయూసి అధ్యక్షులు షేక్.బాజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సమక్షంలో కార్ స్టాండ్ డ్రైవర్లు, ఓనర్లు సుమారు 70మంది పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. డ్రైవర్లకు కారు ఓనర్ల సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ముందుగా కార్ స్టాండ్ పార్కింగ్ వద్ద యూనియర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త వేసినందుకు రూ.5వేల జరిమానా

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రోడ్డుపై చెత్త వేసినందుకు టెంట్ హౌజ్ యజమానికి ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఐదువేల జరిమానా విధించారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్‌లో జ్యోతి టెంట్ హౌజ్ యజమాని రోడ్డు మీద చెత్త వేయడాన్ని గమనించిన అధికారులు ఐదువేల జరిమానా విధించారు.



# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మాతంగి రత్నం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బైరవునిపల్లి ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షుడుగా మాతంగి రత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడు గా మాతంగి రత్నం, ఉపాధ్యాక్షుడు గా అలవాల నరసింహారావు, కార్యదర్శి గా పోలంపల్లి గోపి, ప్రధాన కార్యదర్శి గా మాతంగి రాజేందర్, కోశాధికారిగా దున్న ప్రసాద్, గౌరవ సలహాదారుడు గోపి ఉపేందర్ రావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడారు. ఆటో యూనియన్ సమస్యలను సాధించేందుక ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతీ ఆటో కార్మికుడు యూనియన్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** క్రీడలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు గుండా బ్రహ్మం పేర్కోన్నారు. మండల కేంద్రం లోని గౌతమి పాఠశాల విద్యార్థులకు దసరా సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన క్రీడా కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీసేందుకు అవసరమైన పోటీలకు మంత్రి శ్రీనివాసరెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తో పాటు ట్రస్టు ద్వారా క్రీడలను ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంత్రి కి రుణ పడి ఉన్నట్లు వారు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకన్న, కొండబాలరాంబాబు, అనంతు సత్యనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, బండి కరుణాకర్, వెంకటేష్, చంద్రగానీ విజయ్, గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చక్రి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన ప్రతీబిడ్డకూ పోషకాహారం అందించాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పుట్టిన ప్రతీ బిడ్డ కు పోషక ఆహారం ను అందించాలని ఏసీడీపీవో జె.రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం రైతు వేదిక లో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్ల కు మూడు రోజుల పాటు శిక్షణ శిభిరం ను నిర్వహించారు. మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పుట్టిన బిడ్డ కు మంచి పోషక ఆహారం చాలా అవసరం అన్నారు. బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్యా అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే మన వంతు కృషి చాలా అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల లో అందించే పథకాల గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని సూచించారు. కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె.రమాదేవి, వై.సువర్చల, పి.నాగమణి, కె.పార్వతి తదితరులు పాల్గొన్నారు.




# ఐకెపి వివోఏల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని ఇందిరా క్రాంతిపదం వివోఏ ల సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) ఎన్నిక మంగళవారం జరిగింది. వేము నాగమణి (అధ్యక్షులు), కోనూరు నీలవేణి (కార్యదర్శి), ధోనిమల్లిక (ఉపాధ్యక్షులు), వెంకట్రావమ్మ (కోశాధికారి), కమిటీ నిర్వహణ అధికారి మాధవి, గౌరవ అధ్యక్షులుగా వేము రాంబాబు గౌరవ సలహాదారుగా దామాల దయాకర్ రావు లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పదివేల గౌరవ వేతనాన్ని అమలుపరచాలని గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని అర్హతను బట్టి పదోన్నతి కల్పించాలని తదితర డిమాండ్లతో దశలవారి ఆందోళన చేస్తామని తెలిపారు.



# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**ప్రజాపక్షం/కల్లూరు:** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టు మిత్రులు మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వార్తా సేకరణలకు వెళ్లిన జర్నలిస్టులపై అక్రమ కేసులను బనాయించడం సక్రమం కాదని అక్రమ కేసులను ఎత్తివేయాలని అక్రమ కేసులను పెట్టడం బాధాకరమని ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల బాధ్యత అని ప్రధాన రహదారిపై ర్యాలీతో వెళ్లి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# మైనార్టీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి



- మహిళలు ఆర్థికాభివృద్ధికి దిశగా కృషి చేయాలి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని
- 120 మందికి కుట్టు మిషన్లు పంపిణీ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీవర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలని, వారి సంక్షేమకోసం ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు కోరారు. ముస్లీం మైనార్టీ కార్పోరేషన్, క్రిష్టియన్ మైనార్టీ కార్పోరేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని 120మంది లబ్ధిదారులకు మంజూరైన కుట్టు మిషన్లు మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని, ఆర్థికాభివృద్ధి సాధించిన కుటుంబానికి ఆసరగా నిలవాలన్నారు. ప్రభుత్వాలు తరుచూ హామీలు ఇచ్చినప్పటికీ మైనార్టీల అభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల పేదల కష్టాలు తగ్గించేలా చిన్న స్థాయి ఉపాధి సాధనాలు, ఆర్థిక ప్రోత్సాహం అందితేనే నిజమైన శక్తివంతమైన సమాజం నిర్మించవచ్చన్నారు. మైనార్టీ సంస్థల ద్వారా పంపిణీ చేస్తున్న ఈ కుట్టుమిషన్లు స్వయం ఉపాధికి పునాది వేస్తాయని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మహిళలను, నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు, ఉపాధి పరికరాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కార్పోరేషన్ కమిషనర్ సుజాత, మైనార్టీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావు, తహశీల్దార్ పుల్లయ్య, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, పలువురు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 19న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 19 న కొత్తగూడెంలోని జిఎం కార్యాలయం నందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఏఐటియూసి నాయకులు. మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియూసి ఆధ్వర్యంలో సత్తుపల్లి జెవిఆర్ (సమంత) ఫిట్ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా ఏఐటియూసి సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్లు హాజరై మాట్లాడారు. సిఅండ్ఎండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై వెంటనే సర్క్యులర్ విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2024 2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి దానిలో 35%శాతం లాభాల వాటా కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ నెల 19 న జిఎం ఆఫీస్ ముందు తలపెట్టిన మహాధర్నాలో సత్తుపల్లి జెవిఆర్ నుండి కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేవీఆర్ ఓసి జాయింట్ కార్యదర్శి ఆర్.భరణి, జెవిఆర్ ఓసి పిట్ కార్యదర్శి నర్సింహారావు, సీనియర్ నాయకులు బి.సుధాకర్, ఏసుపాదం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో పోడు భూములు సాధించుకుందాం

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** దున్నేవాడికే భూమి కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటం ఫలితంగా భారతదేశంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కాయని, అదే పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పేదలకు భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని, అట్టి పోరాట స్ఫూర్తితో పోడు భూములు, పోడు భూములకు పట్టాలు వచ్చేవరకు పోరాటం కొనసాగిద్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చెరుకుపల్లి లో గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ చెరుకుపల్లి తుమ్మల నగర్ లో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాట ఫలితంగా పేదలకు ఇళ్ల స్థలాలు దక్కాయని, అట్టి స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైతే ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు గిరిజన ప్రజల పట్ల మంచి మనసుతో ఆలోచించాలని, వారు ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరావు, మహిళా సమైక్య రాష్ట్ర నాయకులు పోటు కళావతి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, పాలకుర్తి వీరయ్య, గడ్డం కృష్ణయ్య, తాటి రాజులు, తాటి కుమారి, ధారా రాజులు, తాటి రాజమ్మ, సులోచన, రాజమ్మ, సీతారాములు, తాటి ప్రసాదు, తాటి పవన్ కుమార్, శంకర్, రాంబాబు, నరేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం



**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట మండలం గణేష్ పాడు ప్రైమరీ స్కూల్లో క్షుద్ర పూజలు కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు రెండు రోజుల నుంచి పాఠశాలలో తరగతి గది ముందు యధావిధిగా క్షుద్ర పూజలు చేస్తున్నారు అని తెలిపారు. ఈ సంఘటనతో పాఠశాలకు రావాలి అంటేనే విద్యార్థులు భయాందోళనలో ఉంటున్నారు అని విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామస్తులు తెలిపారు.

# స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీకి సన్మానం



**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీకి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇల్లందు బ్రాంచ్ తరపున సిఈఆర్ క్లబ్ నందు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ సుదీర్ఘకాలంగా సింగరేణి క్రీడా విభాగానికి విశేష సేవలు అందిస్తున్నారని అనేక మంది క్రీడాకారులను తయారు చేశారని, వారి ఆధ్వర్యంలో సింగరేణికి కోల్ ఇండియా, పబ్లిక్ సెక్టార్లలో విజయాలు సాధించి పెట్టారన్నారు. అంకితభావం, ప్రతిభ, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి కలిగిన జాన్ వెస్లీ ని సింగరేణి క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమణుగూరు ఏరియా జీఎం కమిటీ సభ్యులు ఆవుల నాగరాజు, ఇల్లందు ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, బానోత్ బాలాజీ, ఎండీ షబ్బీర్, రాకేష్, ప్రవీణ్ కుమార్, కామరాజు, గూడూరు కృష్ణ, ఆర్ శ్రీనివాస్, ఆదేపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల డైలీ వేజ్ వర్కర్స్ సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు



**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మెకు అండగా బీఆర్ఎస్ నిలిచింది. వర్కర్లను పర్మినెంట్ చేయాలని, పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని,పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని,కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని అనేక మార్లు స్థానిక ఎమ్మెల్యే నుంచి మంత్రుల వరకు వెళ్లి కోరినా స్పందించకపోవడంతో సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెలు చేస్తున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని పార్కలగండి,అంకంపాలెం, పెద్దగొల్లగూడెం, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల వద్ద సమ్మెలు చేస్తున్న క్రమంలో పార్కలగండిలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్, నాయకులు మిగిలిన సమ్మె జరుగుతున్న శిబిరాల వద్దకు వెళ్లి డైలీవేజ్ వర్కర్స్ కి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా రమేష్, దారా యుగంధర్, రావుల శ్రీను, జలగం వాసు, సోడెం గంగరాజు, రెడ్డిమల్ల నాగయ్య, మొగిలి కృష్ణ, వెంపటి భరత్, మల్లేష్, కాక శంకర్ ప్రసాద్, నరేంద్ర, రంగ, వెంకటేశ్వరరావు, భీమా రాజు, సూరి చలపతిరావు, మాజీ ఎంపీటీసీ కొర్సా శ్రీను, మాజీ సర్పంచ్ కొర్సా వెంకటేశ్వర రావు, పూనేం గోపాల రావు, మొడియం సమ్మె, వాడపల్లి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.

# మూడు చక్రాల సైకిల్ వితరణ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు తన వంతు సహాయం చేస్తున్నట్లు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రంలో భవన్నపాలెం గ్రామానికి చెందిన కుంచం వెంకట కృష్ణ 5 నెలల క్రితం మధిర రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కుతూ కిందపడి తీవ్రగాయాలు అవ్వగా ఒక కాలును పూర్తిగా తొలగించారు. నడవలేని స్థితిలో ఉన్న తనకి జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి 12 వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ ను అన్నపూర్ణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1998 సంవత్సర కాలంలో తాను స్కూల్ కి వెళ్లలేక నడవలేని స్థితిలో ఇంట్లో ఉన్న సమయంలో అప్పటి పెనుబల్లి ఎంపిడిఓ గా ఉన్న విద్యా చందన స్కూల్ కి వెళ్లాలి అనే నా కోరికను గుర్తించి ట్రై సైకిల్ ను ఇప్పించారని ఆమె ఇచ్చిన ట్రై సైకిల్ పై వెళ్లి డిగ్రీ వరకు పూర్తి చేసి, ఉద్యోగం సంపాదించి నాలాగా ఇబ్బంది పడుతున్న పేద దివ్యాంగులకు 10 మందికి ట్రై సైకిల్స్, 12 మందికి వీల్ చైర్స్ అందించినట్లు తెలిపారు. ట్రై సైకిల్ అందచేసిన కార్యక్రమంలో చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల రమేష్, సూరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో సత్తుపల్లి నుండి కాకర్లపల్లి వైపు వెళ్తున్న కారు, కాకర్లపల్లి నుండి సత్తుపల్లి వైపు వస్తున్న ఆటో ఎదురుగా ఢీకొన్న ఘటనలో సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన మాదుగుల సతీష్ (25) కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) గొల్లమండల కృష్ణ, పైలెట్ రాజులపాటి రాధాకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా మండల పరిధిలోని మేడిశెట్టి వారి పాలెం అడ్డరోడ్డు, గంగారం మధ్యలో రాత్రి 12 గంటల సమయంలో రెండు బైకులు ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చింతలపూడి మండలం, సీతానగరం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ సత్తుపల్లి నుండి సీతానగరం వెళుతుండగా.. చింతలపూడి నుండి సత్తుపల్లి వైపు వస్తున్న వ్యక్తిని ఢీకొన్నాడు. తీవ్ర గాయాలు పాలైన దుర్గాప్రసాద్ ను స్థానికులు 108 కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమండల కృష్ణ, పైలెట్ రాధాకృష్ణ క్షతగాత్రుడి కుడికాలు వేలు విరిగి, తలకు బలమైన గాయమై, రక్తస్రావం జరుగుతుండగా హుటాహుటిన ప్రథమచికిత్స అందించి సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వేర్వేరు ప్రమాదాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** జర్నలిస్టులపై అక్రమ కేసులను ఎత్తి వేయాలని, జర్నలిస్టులు రాసే వార్తలు నచ్చక పోతే కేసులు పెడతారా అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. కొణిజర్లలో జర్నలిస్ట్ లపై పోలీసులు పెట్టిన కేసులు ఎత్తి వేయాలని కోరుతూ పెనుబల్లి మండల ప్రెస్ క్లబ్ తరుపున పెనుబల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లమల ప్రతాప్ ఆధ్వర్యంలో మంగళవారం పెనుబల్లి తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల జర్నలిస్ట్ మిత్రులు వేముల రవి, బాజీ, కిరణ్, అశోక్, మీరా పాల్గొన్నారు.

